## ఏ.ఆర్ కె ఆర్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు.స్టీలు ప్లేట్లు పంపిణీ..

### ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు



. భీమవరం జులై 16 : భీమవరం పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు ఆధ్వర్యంలో భీమవరంలోని ఏ.ఆర్.కె.ఆర్ హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు పంపిణీ చేశారు.ఈసందర్భంగా తోట సీతారామలక్ష్మి వైసీపీ హయాంలో ఉపాధ్యాయులను బ్రాందీ కోట్ల వద్ద బాత్రూంలో వద్ద డ్యూటీ వేసి అవమానించారని నేడు చంద్రబాబు ప్రభుత్వంలో చాలా సంతోషంగా పాఠాలు చెబుతున్నారని స్కూల్ విద్యార్థులకు స్టీలు పళ్ళాలు పంపిణీ చేసిన సుబ్రహ్మణ్యరాజును అభినందించారు.టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత విద్యార్థులు మధ్యాహ్నం భోజనం తినడానికి ఇష్టపడుతున్నారని అందుకు కారణం ప్రభుత్వం సరఫరా చేస్తున్న సన్న బియ్యం రుచికరమైన ఆహార పదార్థాలన్నారు.దాత ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన వసతిలో స్టీల్ ప్లేట్లు కొరత ఉన్నందున ఏ.ఆర్.కె.ఆర్ హై స్కూలు విద్యార్థులకు స్టీల్ ప్లేట్లను పంపిణీ చేశామన్నారు.కార్యక్రమం అనంతరం స్కూలు ప్రాంగణంలో టిడిపి నాయకులు మొక్కలు నాటిన తరువాత తోట సీతారామలక్ష్మిని ఉపాధ్యాయులు సన్మానించారు.ఈకార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ పొత్తూరి బాపిరాజు రజక కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పులూరి చంద్రశేఖర్ టిడిపి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మద్దుల రాము చల్లబోయిన గోవింద్ టిడిపి నాయకులు గంట త్రిమూర్తులు యలమంచిలి శ్రీనివాస్ ఎండి షబీనా గంధం రాధ సునీత గౌరీ విన్నకోట వినాయక్ గణేష్ వల్లవరపు సుబ్రహ్మణ్యం గూడూరి సుబ్బారావు నేదునూరి గంగాధర్ తిలక్ చింతాడ శ్రీనివాస్ చింతాడ ప్రసన్న కుమార్ చల్లబోయిన జయరాజు చల్లబోయిన కిరణ్ కుమార్ కోరిపల్లి శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు

## కామ్రేడ్ చిట్టూరి రామకృష్ణ 15వ వర్ధంతి వేడుకలు...



ఆచంట. జూలై 16,, ప్రజల కోసం జీవించేవారు మరణించిన ప్రజల హృదయాల్లో స్థిర స్థాయిగా జీవించే ఉంటారని వల్లూరు సర్పంచ్ నేలపూడి బేబీ అన్నారు. వల్లూరు మాజీ సర్పంచ్ సిపిఎం నాయకులు కామ్రేడ్ చిట్టూరి రామకృష్ణ 15వ వర్ధంతి వేడుకలు వల్లూరు సెంటర్లో ఆయన స్థూపం వద్ద బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కుటుంబ సభ్యులు చిట్టూరి రాంబాబు తన తండ్రి చిట్టూరి రామకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు మైలే ఏసురత్నం మాట్లాడుతూ తన చివరి శ్వాస విడిచేంతవరకు ఉద్యమమే ఊపిరిగా జీవించిన వ్యక్తి కామ్రేడ్ రామకృష్ణ అని కొనియాడారు. ఆయన ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకెళ్లవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రజా ఉద్యమంలో కూడా రామకృష్ణ తనదైన ముద్ర వేసుకున్నారని అన్నారు. వల్లూరు సర్పంచ్ గా ఆయన చేసిన సేవలు ఇప్పటికీ ప్రజల హృదయాల్లో స్థిర స్థాయిగా నిలిచిపోయాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గేద్దాడ శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ తాళం శ్రీనివాసరావు, దేవళ్ల రమేష్, ఏడిది శ్రీనివాసరావు, ఏడిది వెంకట కృష్ణారావు, చిట్టూరి శ్రీనివాస్, బొర్రా ధర్మారావు, సత్యనారాయణ, శ్రీనివాసరావు, ప్రసాద్, వెంకటేశ్వరరావు, బాలాజీ, విజయ్ కుమార్, దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

## వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రోడక్ట్ అవార్డు అందుకున్న కలెక్టర్ కు సత్కారం

భీమవరం జూలై 16 ( ఉద్యోగ బాధ్యత వృత్తి ధర్మాన్ని పాటిస్తే ప్రజా మన్నన అవార్డులు పొందగలుగుతామని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రోడక్ట్ (ఒడిఒపి) అవార్డు అందుకున్న కలెక్టర్ నాగరాణిను పెద అమిరంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయి, వెంకటేశ్వర స్వామి దేవస్థాన అధ్యక్షులు కంతేటి వెంకటరాజులు అభినందించి సత్కరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 7 ఉత్పత్తుల్లో పగో జిల్లాలోని నరసాపురం క్రోచెట్ లేస్ ప్రొడక్ట్స్ కు ఓడిఓపి అవార్డు లభించడం గొప్ప విశేషమని వారు అన్నారు. దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన 8 జౌళి చేతి ఉత్పత్తుల్లో ఆంధ్రప్రదేశ్ లోని పగోజిల్లా నరసాపురం లేసుకు భౌగోళిక సూచిక గుర్తింపు లభించిందని, అంతర్జాతీయ వర్క్ షాప్ లో జిల్లా కలెక్టర్ నాగరాణి పాల్గొని నరసపూర్ క్రోచెట్ లేస్ ప్రొడక్ట్స్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ కు కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ చేతులు మీదుగా (జిఐ) సర్టిఫికేట్‌ను అందుకున్నారని అన్నారు.

# ఆక్రమణల క్రమబద్ధీకరణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### విశాఖ, భీమిలి డివిజన్ల రెవెన్యూ కాన్ఫరెన్సుల్లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

.విశాఖపట్టణం(విజయ సారథి):అభ్యంతరం కాని అనధికారిక ఆక్రమణలు, నివాసయోగ్యమైన కట్టడాల క్రమబద్ధీకరణపై రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన జీవో నెం.30 తాలూక ఉద్దేశాలను, ఆవశ్యకతలను ప్రజలకు తెలియపరచాలని, పూర్తి సహకారం అందించాలని సూచించారు. జీవో ప్రకారం 15.10.2019 తేదీకి ముందు జరిగిన ఆక్రమణలను పరిగణనలోకి తీసుకొని ప్రక్రియలను వేగవంతం చేయాలన్నారు. సచివాలయాల వారీగా జాబితాలను ప్రచురించాలని సూచించారు. బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్ మీటింగు హాలులో వేర్వేరుగా జరిగిన విశాఖపట్టణం, భీమిలి రెవెన్యూ డివిజన్ల కాన్ఫరెన్స్ లలో పలు అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన వినతులు, పీజీఆర్ఎస్ వేదికగా వచ్చిన వినతుల పరిష్కారంలో చొరవ చూపాలని, వివిధ సమస్యల పరిష్కారం కోసం తమ వద్దకు వచ్చే సామాన్యుల పట్ల సానుకూల వైఖరితో వ్యవహరించాలని, సత్వర సేవలందిస్తూ అండగా నిలవాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అందిస్తున్న సేవలపై సానుకూల వైఖరి వచ్చేలా ప్రతి ఒక్కరూ



వ్యవహరించాలని, స్నేహపూర్వక వాతావరణంలో సేవలందించాలన్నారు. కార్యాలయాలకు వచ్చే ప్రజతో మర్యాదగా ఉండాలని, వారి సంతృప్తే కొలమానంగా రెవెన్యూ సిబ్బంది పనితీరును అంచనా వేస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. రీ సర్వే, మ్యుటేషన్ల ప్రక్రియలో పారదర్శకత లోపించకుండా పని చేయాలని చెప్పారు. భూముల క్రమబద్ధీకరణ విషయంలో చురుగ్గా వ్యవహరించాలని, ఆక్రమణల తాలూక వివరాలను ప్రతి సచివాలయం పరిధిలో ప్రదర్శించాలని ఆదేశించారు. కోర్టు కేసుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, నిర్ణీత సమయంలో చర్యలు తీసుకోవాలని, కౌంటర్లు దాఖలు చేయాలని చెప్పారు. ప్రభుత్వ నిర్దేశాలకు అనుగుణంగా ప్రతి అధికారీ పని చేయాలని, ప్రజా సేవలో మరింత నాణ్యత కనిపించేలా వ్యవహరించాలని పేర్కొన్నారు.జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, ఆర్డీవోలు పి. శ్రీలేఖ, సంగీత్ మాథుర్, సర్వే శాఖ ఏడీ సూర్యారావు, కలెక్టరేట్ ఏవో ఈశ్వరరావు, కలెక్టరేట్ లోని వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు, తహశీల్దార్లు, డీటీలు, మండల సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ పై అవగాహనా సదస్సు..

పాలకొల్లు,: జులై 16, : శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాల తెలుగు విభాగం,కంప్యూటర్ సైన్స్ ,ఐ క్యూ ఏ సి విభాగాల సంయుక్త ఆధ్వర్యం లో సైబర్ క్రైమ్ పై అవగాహనా సదస్సు నిర్వహించబడింది. కళాశాల ప్రిన్సిపాల్ డా తిరువీధుల రాజరాజేశ్వరి అధ్యక్షతన నిర్వహించబడిన ఈ కార్యక్రమానికి పాలకొల్లు గ్రామీణ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై యువత ఆన్లైన్ మోసాల పట్ల జాగురూకతతో మెలగాలన్నారు.అపరిచిత వ్యక్తులు అపరిచిత నంబర్స్ ద్వారా మనలో లోటుపాట్లను తెలియజేస్తూ మోసాలకు పాల్పడతారని మనం ఏ తప్పు చేయనప్పుడు అటువంటి వ్యక్తుల మాటలను ధైర్యంగా ఎదుర్కోవచ్చన్నారు.ఆన్లైన్ మోసాలు చేసే వారు విద్యావంతులను సంఘం లో ఉన్నత స్థానంలో ఉన్నవారిని టార్గెట్ గా చేసుకొని వారి వీక్నెస్ మీద దెబ్బకొడుతూ డిజిటల్ అరెస్ట్ అంటూ భయభ్రాంతులకు గురిచేస్తారని మనం ఆలోచించుకునే అవకాశం కూడా లేకుండా ప్రశ్నల మీద ప్రశ్నలు వేస్తూ మనం తడబడే లోపే మనదగ్గర సమాచారాన్ని సేకరించి మన బ్యాంకు ఖాతాలో డబ్బులు దోచేస్తారని తెలియజేసారు.ఇటువంటి వారికి మన సమాచారం కానీ,మన అకౌంట్ విషయాలు కాని చెప్పవద్దని ఎటువంటి ఓటీపీ లు తెలియచేయకూడదన్నారు.ప్రజలు వాట్సాప్,ఫేస్బుక్,ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియాలో తమ సమాచారాన్ని పోస్ట్ చేయటం వలన సైబర్ నేరగాళ్లకు అది ఒక వరం లా మారిందని తద్వారా వారి సమగ్ర సమాచారం వారిచేతుల్లో ఉంటుందన్నారు.ప్రజలు సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.ముఖ్యంగా భారతదేశం నేడు డిజిటల్ యుద్ధాన్ని ఎదుర్కొంటుందని అనేక దేశాల వాళ్ళు సైబర్ నేరగాళ్ళను మనదేశం పై ఉసిగొల్పి మనదేశ ఆర్థికవ్యవస్థను చిన్నాభిన్నం చేయటానికి ప్రయత్నిస్తున్నారని వారికి మనదేశం దీటైన సమాధానం చెబుతుందన్నారు.విద్యార్థులు సమాజ నడవడికను గుర్తిస్తుండాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తిరువీధుల రాజరాజేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులకు అనేక ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలుకుతూ వారిచేత సైబర్ నేరాలు చేయించే స్థితికి తీసుకువస్తున్నారని దీనిని గ్రహించాల




న్నారు.ముఖ్యంగా విద్యార్థులు ఆన్లైన్ లోన్ యాప్ లకు ,గేమ్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు.ఒకప్పుడు ప్యాకెట్ లో బుక్స్ పెట్టుకొని చదువుకునేవారని నేడు ఆ స్థానాన్ని సెల్ ఫోన్ లు ఆక్రమించాయని అయితే సాంకేతికతను అవసరాలకు తగినట్లు ఉపయోగించుకోవాలి గాని అనర్థాలకు ఉపయోగించకూడదనా న్నరు.అలా చేస్తే జైలు పాలు అవ్వవలసిన పరిస్థితి వస్తుంద న్నారు.విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ నేర్చుకొని జీవితం లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ టి. కృష్ణ, ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ శ్రీ కె. భద్రాచలం, డిసిప్లిన్ కమిటీ కన్వీనర్ డాక్టర్ బూసి వెంకట స్వామి, అధ్యాపకులు డాక్టర్ వి. విజయలక్ష్మి, డాక్టర్ ఎమ్. రామకృష్ణ, డాక్టర్ సిహెచ్ ఉషారాణి, డి మన్మధరావు, సిహెచ్ రవికుమార్ ,కే దశరథ్, హెప్సిబా, శివకృష్ణ,వం శీ,పార్థసా రధి,వి.శిరీష, బి.ఆశాజ్యోతి,దశరథ్,పి శ్రీనివాసరావు, జి డి శ్రీనివాసరావు,రమేష్ కుమార్ ,చిన్ని,స్వర్ణలత,పి జ్యోత్న,దుర్గేశ్వరి,వేణు మాధురి, అధ్యాపకేతర సిబ్బంది, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బాబు అంటేనే వెన్నుపోటు .. మోసం

### బూటకపు హామీలివ్వడంలో చంద్రబాబు సిద్ధహస్తుడు

### భీమవరంలో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవ్వురు శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు ప్రసాద్ రాజు, జిల్లా పరిశీలికులు మురళీ కృష్ణంరాజు

భీమవరం జూలై 16 చంద్రబాబు వెన్నుపోటు, మోసం చేయడంలో నిష్ణాతుడని తెలిసినప్పటికీ మరోసారి ప్రజలను నమ్మి మోసపోయారని ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, వైఎస్సార్ సిపి జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాద్ రాజు, జిల్లా పరిశీలికుడు ముదునూరి మురళీ కృష్ణంరాజు అన్నారు. భీమవరం మండలం రాయలం గ్రామంలో మంగళవారం భీమవరం నియోజక వర్గ వైఎస్సార్ సిపి అధ్వర్యంలో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు బూటకపు హామీలిచ్చి ఇంటింటికీ మ్యానిఫెస్టో బాండ్లు పంపిణీ చేసి కూటమి ప్రభుత్వం ప్రజల్ని నమ్మించి మోసం చేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందన్నారు. అధికారం చేపట్టిన ఏడాదికే కూటమి ప్రభుత్వంపై ప్రజలకు నిరాశ ఏర్పడిందన్నారు. భీమవరం



నియోజకవర్గ ఇన్ ఛార్జ్ చినిమిల్లి వెంకటరాయుడు, పార్లమెంట్ ఇన్ ఛార్జ్ గూడూరి ఉమాబాల మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ ఇస్తామని రైతుల్ని, ఆడబిడ్డ నిధి ఇస్తామని మహిళల్ని, 50 ఏళ్లకే పింఛను ఇస్తామని బీసీ వర్గాలను కూటమి ప్రభుత్వం నమ్మించి మోసం చేసిందని అన్నారు. అధికార దాహంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్ లు ఇష్టానుసారంగా హామీలు గుప్పించారన్నారు. కార్యక్రమంలో పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు కోడె విజయలక్ష్మి, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, జడ్పీటీసీ కాండ్రేగుల నరసింహ మూర్తి, మేడిద జాన్సన్, కోడె యుగంధర్, కామన నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు గాదిరాజు రామరాజు, మాజీ కౌన్సిలర్లు పాలవెల్లి మంగ, చిగురుపాటి సందీప్, ఇంటి సత్యనారాయణ, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు,రేపు జిల్లాలో ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ పర్యటన

విశాఖపట్నం(విజయ సారథి):ఈనెల 17,18 తేదీలలో విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు శ్రీ వడ్డేపల్లి రామచందర్ పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు.ఇందులో భాగంగా ఆయన 17వ తేదీ ఉదయం హెచ్పిసిఎల్ అతిథి గృహం నుండి బయలు దేరి 11 గంటలకు మిందిలోని బీహెచ్ఎల్ ప్లాంటును సందర్శించి, అక్కడ ఉన్నతాధికారులతో సమావేశమవుతారు. మధ్యాహ్నం 3గంటలకు అనకాపల్లి జిల్లా కలెక్టర్, ఎస్పీ మరియు జిల్లా అధికారులతో సమావేశమై వివిధ అంశాలపై సమీక్షిస్తారు. రాత్రికి హెచ్పిసిఎల్ అతిధి గృహంలో బస చేస్తారు.18వ తేదీ ఉదయం 10.30 గంట లకు హెచ్పీసీఎల్ రిఫైనరీ ప్లాంటును సందర్శించి అక్కడి సీనియర్ అధికారులతో సమావేశమవుతారు. మధ్యాహ్నం 3 గంటలకు విశాఖపట్నం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్, సీపీ ,జిల్లా అధికారులతో సమీక్షిస్తారు. 18వ తేదీ హెచ్పిసిఎల్ అతిథి గృహం లో రాత్రి బస చేస్తారు.19వ తేదీ సాయంత్రం ఆయన విమానంలో ఢిల్లీ బయలుదేరి వెళతారు.

## చిత్రావతి, పైడిపాలెం రిజర్వాయర్లలో పుష్కలంగా నీళ్ళు

### ఆయకట్టుకు నీళ్లివ్వకుండా రాజకీయాలు

### ఎంపి వైఎస్ అవినాశ్ రెడ్డి విమర్శలు

కడప,జూలై16: చిత్రావతి, పైడిపాలెం రిజర్వాయర్లలో పుష్కలంగా నీళ్ళు ఉన్న ఆయకట్టు- చెరువులకు నీళ్లు వదలడం లేదని, దీనికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని కడప పార్లమెంటు- సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. బుధవారంపులివెందుల ఆర్డిఓ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎర్రబెల్లి, భూమయ్యగారిపల్లి చెరువులకు నీళ్లు వదలమని అధికారులను అడిగితే మోటర్లు పనిచేయలేదని ఒకసారి, ట్రాన్స్ఫర్లు పని చేయలేదని మరోసారి సాకులు చెబుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. 'మరమ్మతులు మేము చేపిస్తామంటే చేయనివ్వరు, వాళ్లు చేయరు' అని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు పులివెందులను హార్టికల్చర్ హబ్ అని చెప్తున్నా అధికారులు మాత్రం చెరువులకు నీళ్లు వదలడం లేదన్నారు. రైతులు సాగునీరు కోసం బోర్లు వేసుకుని లక్షల రూపాయలు ఖర్చు పెట్టు-కుంటు-న్నారన్నారు. ఇప్పటి-కై-నా అధికారులు నిద్ర మేల్కొని చెరువులకు నీళ్లు నింపాలని ఆయన కోరారు.

## కామ్రేడ్ చిట్టూరి రామకృష్ణకు నివాళులు..

ఆచంట : జులై 16, కామ్రేడ్ చిట్టూరి రామకృష్ణ 15వ వర్ధంతి వేడుకలు... ప్రజాశక్తి ఆచంట. ప్రజల కోసం జీవించేవారు మరణించిన ప్రజల హృదయాల్లో స్థిర స్థాయిగా జీవించే ఉంటారని వల్లూరు సర్పంచ్ నేలపూడి బేబీ అన్నారు. వల్లూరు మాజీ సర్పంచ్ సిపిఎం నాయకులు కామ్రేడ్ చిట్టూరి రామకృష్ణ 15వ వర్ధంతి వేడుకలు వల్లూరు సెంటర్లో ఆయన స్థూపం వద్ద బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కుటుంబ సభ్యులు చిట్టూరి రాంబాబు తన తండ్రి చిట్టూరి రామకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు మైలే ఏసురత్నం మాట్లాడుతూ తన చివరి శ్వాస విడిచేంతవరకు ఉద్యమమే ఊపిరిగా జీవించిన వ్యక్తి కామ్రేడ్ రామకృష్ణ అని కొనియాడారు. ఆయన ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకెళ్లవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రజా ఉద్యమంలో కూడా రామకృష్ణ తనదైన ముద్ర వేసుకున్నారని అన్నారు. వల్లూరు సర్పంచ్ గా ఆయన చేసిన సేవలు ఇప్పటికీ ప్రజల హృదయాల్లో స్థిర స్థాయిగా నిలిచిపోయాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గేద్దాడ శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ తాళం శ్రీనివాసరావు, దేవళ్ల రమేష్, ఏడిది శ్రీనివాసరావు, ఏడిది వెంకట కృష్ణారావు, చిట్టూరి శ్రీనివాస్, బొర్రా ధర్మారావు, సత్యనారాయణ, శ్రీనివాసరావు, ప్రసాద్, వెంకటేశ్వరరావు, బాలాజీ, విజయ్ కుమార్, దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.



